కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం

కూరగాయల మార్కెట్‌ ఏర్పాటుకు కృషి : కడియం

స్టేషన్‌ ఘన్‌పూర్‌, జనవరి 28 : శివునిపల్లిలో కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్‌ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. మండలంలోని శివునిపల్లి కూరగాయల మార్కెట్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్‌ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి వెళ్లి వస్తూ స్థానికంగా కూరగాయలను కొనుగోలు చేసి, చిరు వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడి చిరువ్యాపారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్‌, రజాక్‌యాదవ్‌, పాంనూర్‌ సర్పంచ్‌ కోతి భిక్షపతి, బీఆర్‌ఎస్‌ నాయకుడు అంబటి కిషన్‌రాజు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

లింగాలఘనపురం, జనవరి 28 : స్థానిక మండల పరిషత్‌ సమావేశపు హాలులో సోమవారం ఉదయం 10గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో సు రేందర్‌నాయక్‌ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్టేషన్‌ఘన్‌పూర్‌ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆహ్వానితులుగా జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్నందున వారికి వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీనికి మండలం లోని అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

మోడల్‌ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

నర్మెట, జనవరి 28 : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్‌ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్‌ టీ శరత్‌కుమార్‌ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే నెల 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్‌ 7న ఉంటుందని తెలిపారు. 6వ తరగతిలో 100సీట్లు, అలాగే 7, 8, 9,10వ తరగతిలో ఉన్న సీట్లకు అడ్మిషన్లు ఉంటాయని వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు వెంటనే అప్లై చేసుకోవాలని శరత్‌ కుమార్‌ సూచించారు.

తేనెటీగల దాడిలో ఒకరికి అస్వస్థత

అస్వస్థతకు గురైన గట్టయ్య

రఘునాథపల్లి, జనవరి 28: తేనెటీగల దాడిలో ఒకరు అస్వస్థతకు గురైన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి గట్టయ్య ఇదే గ్రామానికి చెందిన కావటి యాదగిరి వద్ద గొర్రెల కాపరిగా పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే ఆదివారం ఉదయం గొర్రెలను అడవికి తరలించి మేపుతుండగా సమీపంలోని తేనెతుట్టె నుంచి తేనెటీగలు ఒక్కసారిగా గట్టయ్యపై దాడి చేశాయి. దీంతో స్పృహతప్పి పడిపోవడంతో స్థానికులు గుర్తించి 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే బాధితుడిని టెక్నిషియన్‌ భాస్కర్‌, రాకేశ్‌ జనగామలోని దవాఖానకు గట్టయ్యను తరలించారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ములుగు జిల్లా, ములుగు మండలం, ములుగు గ్రామం వద్ద వ్యవసాయ భూమి ఎ. 1.00 గుంటల విస్తీర్ణం, సర్వే నం. 209/బి యొక్క దీని **సరిహద్దులు:** తూర్పు: అజ్మీరా భంజి గారి వ్యవసాయ భూమి, పడమర: నంద నాయకుడు గారి వ్యవసాయ భూమి, ఉత్తరం: కోయిల సాంబయ్య గారి వ్యవసాయ భూమి, దక్షిణం: ఇతరుల వ్యవసాయ భూమి, మరియు ములుగు జిల్లా, ములుగు మండలం, పల్సపల్లి గ్రామం వద్ద గల 180 చ.గజాల విస్తీర్ణంలో గల ఇల్లు ఇ.నెం. 13-138 మరియు **సరిహద్దులు:** తూర్పు: భుజుగుంట్ల మొగిలి గారి ఇల్లు, పడమర: కొనుపుల సమ్మయ్య గారి ఇల్లు, ఉత్తరం: రోడ్, దక్షిణం: బంధ కుమారస్వామి గారి ఇల్లు. పైన తెల్పిన 2 ఆస్తులు మరణించిన తోట రాధమ్మ వారసులు (ఆగ్నేట్స్) అయిన నా క్లయింట్లు వేలుపుల లక్ష్మి మరియు ఆమె ఇతర కుటుంబ సభ్యులకు చెందినవి. దీనికి సంబంధించి పార్టిషన్ మరియు విడి స్వాధీనత కొరకు ఒక సివిల్ దావాను గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎట్ ములుగు ఫైలుపై O.S.No. 95/2023 ప్రకారం ఫైలు చేయబడింది మరియు అది పెండింగ్‌లో ఉంది. విషయం అనగా పై సదరు O.S.No. 95/2023 యొక్క సూట్ షెడ్యూల్ ఆస్తులు ఐటం నం.1 మరియు ఐటం నం.2 అయిన పై సదరు వ్యవసాయ భూమి మరియు ఇంటి ఆస్తికి సంబంధించి ఏ విధమైన అమ్మకం లావాదేవీ/ఒప్పందం అనుమతించబడదు అని సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. ఏవేని అటువంటి లావాదేవీలు జరిపినట్లయితే, అది వారి స్వంత నష్టపూచీ అవుతుంది మరియు సదరు లావాదేవీలు న్యాయస్థానంలో చెల్లనివిగా పరిగణించబడతాయి. అందువల్ల ఈ ప్రకటన

సం/- **మహమ్మద్ అజామ్, అనీస్ ఫాతిమా, M.K. తన్వీరుద్దీన్,** అడ్వకేట్స్

ఇం.నం. 11-23-1419/1, దేశాయిపేట్ రోడ్, వరంగల్, సెల్: 8801177977

జపాన్‌లో నర్సింగ్‌ పోస్టులు

జనగామ చౌరస్తా, జనవరి 28 : తెలంగాణ ఓవర్సీస్‌ మ్యాన్‌ పవర్‌ కంపెనీ లిమిటెడ్‌ (టామ్‌ కామ్‌) కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జపాన్‌లో నర్సింగ్‌ ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 29న(నేడు) హైదరాబాద్‌లో స్క్రీనింగ్‌ టెస్ట్‌ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సీహెచ్‌ ఉమారాణి తెలిపారు. బీఎస్సీ నర్సింగ్‌, జేఎన్‌ఎం డిప్లామా పూర్తి చేసి, 22నుంచి 30ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులు నేషనల్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ స్కిల్‌ ట్రెయినింగ్‌ (ఎన్‌ఎస్‌టీఐ) కార్యాలయం, శివం రోడ్డు, విద్యానగర్‌, హైదరాబాద్‌కు ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటలలోపు జరిగే స్క్రీనింగ్‌ పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. 8919047600 లేదా 9573945684లో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SERVICE

సెప్టిక్‌ ట్యాంక్‌ క్లీనర్‌

★ సెప్టిక్‌ ట్యాంక్‌ క్లీనర్‌ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్‌ మిషన్‌ ద్వారా సెప్టిక్‌ ట్యాంక్‌ క్లీన్‌ చేయబడును. డి.ఎస్‌. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

HOSTEL FOR SALE

★ సుబేదారి నందు గల గర్ల్స్‌ హాస్టల్‌ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్‌). సంప్ర. సెల్‌: 8328620934
NTW-323251

CHANGE OF NAME
I, the undersigned **VANITHA GADE** (New Name), previously called VANITA. G (Old Name), R/o.H.No 29-1-96/1, Manthrapuri Colony, Near Yerragattu Gutta X Road, Hasanparthy Mandal, Hanumakonda District, Telangana State-506 371, India, and solemnly declare.

WANTED
★ **హరేకృష్ణ హోంకేర్‌, హైదరాబాద్‌ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్‌, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్‌ కమీషన్‌: 6K. 9640468899 / 9640258899.
NT-319424

గమనిక
క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్‌ అండ్‌ వైట్‌ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్‌ అండ్‌ వైట్‌ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సైనిక్‌ స్కూల్‌ను తరలిస్తే సహించం

- వరంగల్‌ను ఎడ్యుకేషన్‌ హబ్‌గా తీర్చిదిద్దాలి
- మంజూరైన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- స్టేషన్‌ఘన్‌పూర్‌ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సైనిక్‌ స్కూల్‌ తరలింపుపై ప్రతిపాదన పత్రాలను చూపుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ ఘన్‌పూర్‌, జనవరి 28 : కేంద్ర ప్రభుత్వం వరంగల్‌కు 2016లో మంజూరు చేసిన సైనిక్‌ స్కూల్‌ను తరలిస్తే సహించేది లేదని మాజీ మంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్‌ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దీనిని వెంటనే అడ్డుకోకుంటే ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌ బీఆర్‌ఎస్‌ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం వరంగల్‌ను ఎడ్యుకేషన్‌ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో అనేక విద్యాసంస్థలను ఇక్కడ కేటాయించిందని తెలిపారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వరంగల్‌కు వెటర్నరీ, అగ్రికల్చర్‌, హైదరాబాద్‌ పబ్లిక్‌ స్కూల్‌, సైనిక్‌ స్కూల్‌ తీసుకొచ్చానని గుర్తుచేశారు. హెల్త్‌ యూనివర్సిటీ కూడా తీసుకొచ్చామని, సైనిక్‌ స్కూల్‌ మాత్రమే ఇంకా ప్రారంభం కాలేదన్నారు. 2016లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక సైనిక్‌ స్కూల్‌ను మంజూరు చేస్తే నాటి సీఎం కేసీఆర్‌ దీనిని వరంగల్‌కు కేటాయించారని వివరించారు. ఇందుకోసం ధర్మసాగర్‌ మండలం ఎలుకుర్తిలో 49.32 ఎకరాల స్థలాన్ని గుర్తించామన్నారు. దీనిపై 2015 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర రక్షణ శాఖకు అంగీకారం కుదుర్చుకొని ఒప్పందం చేసుకుందన్నారు. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్‌ రాష్ట్రానికి మరో సైనిక్‌ స్కూల్‌ కావాలని కేంద్ర మంత్రులను కోరినట్లు తెలిసిందని ఆయన తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం కొత్తగా 100 సైనిక్‌ స్కూళ్లను మంజూరు చేయాలని ఆలోచిస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయన్నారు. కానీ మన రాష్ట్రానికి కొత్తగా సైనిక్‌ స్కూల్‌ ఇచ్చేందుకు సంసిద్ధంగా లేకపోవడం వల్ల గతంలో వరంగల్‌కు మంజూరైన సైనిక్‌ స్కూల్‌ను కంటోన్మెంట్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఇందులో భాగంగా 50 ఎకరాల స్థలం కేటాయించాలని విద్యాశాఖ కంటోన్మెంట్‌ బోర్డుకు ప్రతిపాదనలు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సైనిక్‌ స్కూల్‌ను ఎలుకుర్తిలో ఏర్పాటుచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన పలుకుబడితో మరో సైనిక్‌స్కూల్‌ మంజూరు చేయించి ఎక్కడైనా ఏర్పాటు చేసుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. ఉమ్మడి వరంగల్‌ జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు కొత్తగా విద్యాసంస్థలు తీసుకురాకపోయినా పర్వాలేదు కానీ, వరంగల్‌లో విద్యావకాశాలు మెరుగుపడేలా చూడాలని సూచించారు.

మంజూరైన పనులు ఆపొద్దు..

కాంగ్రెస్‌ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో, అమలు కాని 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటిని నెరవేర్చేందుకు లక్ష కోట్ల రూపాయలు అవసరమని, ఈ పరిస్థితుల్లో కొత్త పనులు చేపట్టకపోయినా పర్వాలేదు కానీ గత ప్రభుత్వం ప్రారంభించిన, మంజూరు చేసిన పనులను పూర్తిచేయాలని కడియం సూచించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సీఆర్‌ఆర్‌, ఎంఆర్‌ఆర్‌, సీడీపీ, పీఎంజీఎస్‌వై కింద రూ.200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు, కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు ఒక్కో భవనానికి గిరిజన సంక్షేమ శాఖ నుంచి రూ.20 లక్షల చొప్పున, గ్రామాలకు లింకురోడ్లు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో బంజారా భవన నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేశామన్నారు. కేవలం గిరిజన సంక్షేమ శాఖ నుంచే రూ.78.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తం రూ.278.50 కోట్లతో పలు శాఖల పనులుండగా వీటిలో కొన్ని వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.

సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించాలి..

సర్పంచ్‌ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని కడియం కోరారు. సర్పంచులు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, వీటిని ప్రారంభించే సమయానికి వారి పదవీ కాలం ముగుస్తుందన్నారు. పనులు ప్రారంభించాలని సర్పంచ్‌లు కోరుతుంటే వీలు చూసుకుని వస్తామని మంత్రులు చెబుతున్నారని విమర్శించారు. జీపీలకు ప్రత్యేకాధికారులను నియమించి స్థానిక సంస్థలను తమ గుప్పిట్లోకి తీసుకోవాలని ప్రభుత్వం చూస్తున్నదని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఎన్నికలు జరిగే వరకు ఇప్పుడున్న ప్రజాప్రతినిధులను కొనసాగించాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్‌ జిల్లా నాయకులు బెలిదె వెంకన్న, రాపోలు మధుసూదన్‌రెడ్డి, బూర్ల శంకర్‌, నీల గట్టయ్య, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, రజాక్‌ యాదవ్‌, వెంకటస్వామి, గట్టు రమేశ్‌, కందుల గట్టయ్య, రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేశ్‌, సొసైటీ డైరెక్టర్‌ తోట సత్యం, జీడి రమేశ్‌, కనకం రమేశ్‌, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతికుమార్‌, ఐలోని సుధాకర్‌, కడియం యువసేన అధ్యక్షులు జీడి ప్రసాద్‌, సంపత్‌ రాజ్‌, దుంపల పద్మారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

కళలను కాపాడుతున్న గడ్డం సమ్మయ్య

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

గడ్డం సమ్మయ్య కుటుంబ సభ్యులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు

దేవరుప్పుల, జనవరి 28: దశాబ్దాలుగా జానపద కళల్లో రాణిస్తూ ఇందుకు నిరంతరం కృషి చేస్తున్న గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం ఆనందకరమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో గడ్డం సమ్మయ్య, ఆయన సతీమణి శ్రీరంజనిని వారు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలకు గడ్డం సమ్మయ్య ఊపిరిపోస్తున్నారని కొనియాడారు. గడ్డం సమ్మయ్య ఈ ప్రాంతానికి చెందిన వారు కావడం మనకు గర్వకారణమన్నారు. అనంతరం గడ్డం సమ్మయ్య కుటుంబ సభ్యులు సోమరాజ్‌, హిమ గిరి, మురళీకృష్ణ, అన్నదమ్ములు వెంకటయ్య, గణపతితో వారు ఫొటో దిగి ఆర్థిక సాయాన్ని అందించారు. సర్పంచ్‌ పులిగిల్ల సుధాకర్‌, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, చామల విక్రంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌ గౌడ్‌, ఏల సుందర్‌, చింత రవి, కోతి ప్రవీణ్‌, వంగ అర్జున్‌, ఖాసీం, గడ్డం రాజు, కారుపోతుల యాదగిరి, పానుగంటి కృష్ణ, మేడ విద్యాసాగర్‌, ఎల్లయ్య పాల్గొన్నారు.

బోరుబావి పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సిద్ధూగౌడ్‌, సర్పంచ్‌ జయరాజేశ్వర్‌గౌడ్‌

అండర్‌ డ్రైనేజీ పనులు ప్రారంభం

లింగాలఘనపురం, జనవరి 28 : మండలంలోని నవాబుపేటలో రూ.5.70 లక్షలతో చేపట్టిన అండర్‌ డ్రైనేజీ, బోరు బావి తవ్వకం పనులను ఎంపీటీసీ తీగల సిద్ధూగౌడ్‌, సర్పంచ్‌ బూడిద జయరాజేశ్వర్‌గౌడ్‌ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తీగల సిద్ధూగౌడ్‌ మాట్లాడుతూ తన ఎంపీటీసీ పరిధిలోని నిధులతో గ్రామానికి మౌలిక సదుపాయాలను కలిగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సర్పంచ్‌ బూడిద జయరాజేశ్వర్‌గౌడ్‌ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో నాయకులు బొల్లంపెల్లి నాగేందర్‌, రంపె కుమార్‌, శ్రీనివాస్‌, రాజు, నరేందర్‌, వెంకన్న, చంద్రమౌళి, కృష్ణ, రాములు, రవికుమార్‌, మల్లేశం, రమేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

జఫర్‌గఢ్‌, జనవరి 28 : మండలంలోని పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్‌ అంబటి ఆంజనేయులు కోరారు. ఆదివారం ఆయన ఒక్రపకటన విడుదల చేశారు. వరంగల్‌, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికల నోటిఫికేషన్‌ జారీ అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో 2020 నవంబర్‌ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆంజనేయులు సూచించారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకున్నవారు సైతం దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ ఉత్తీర్ణత మెమో, ప్రొవిజినల్‌ సర్టిఫికెట్‌, ఓటరు ఐడీ, ఆధార్‌, పాస్‌పోర్ట్‌ సైజ్‌ ఫొటోతో గెజిటెడ్‌ అధికారితో ధ్రువీకరించిన పత్రాలతో వచ్చే నెల 6లోగా అందించాలని కోరారు.

బెల్ట్‌ షాపులపై టాస్క్‌ఫోర్స్‌ పోలీసుల దాడులు

జఫర్‌గఢ్‌, జనవరి 28 : మండలంలోని కూనూరులో బెల్ట్‌ షాపులపై టాస్క్‌ఫోర్స్‌, సివిల్‌ పోలీసులు శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు బెల్ట్‌ షాపుల్లో అక్రమంగా నిల్వ చేసిన సుమారు రూ.40వేల విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్‌ షాపులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్‌ ఆదివారం విలేకరులకు తెలిపారు.

విద్యతోనే సమాజంలో అభివృద్ధి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

లోగోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, జనవరి 28 : విద్యతోనే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోగలమని, ఆ దిశగా విద్యార్థులు చదువులో రాణించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని సెయింట్‌ పాల్స్‌ హైస్కూల్‌లో ఆదివారం సిల్వర్‌ జూబ్లీ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా వరంగల్‌ డయాసిస్‌ ప్రెసిడెంట్‌ బిషప్‌ ఉడుముల బాల, గౌరవ అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా డీఈవో కే రాము, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పోకల జమున లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ సేవా దృక్పథంతో పరిసర ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్య ద్వారా మాత్రమే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలమని అన్నారు. బిషప్‌ ఉడుముల బాల మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికే క్రైస్తవ విద్యాలయాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. పాఠశాలలో 25 ఏళ్లుగా అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఎండీ సర్దార్‌ ఖాన్‌, టీ ప్రవీణ్‌రెడ్డిని అతిథులు సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ మేకల రాంప్రసాద్‌, ఎస్సై ఎం శ్వేత, కౌన్సిలర్‌ బండ పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్‌ మరియ జోసెఫ్‌, ఫాదర్స్‌ ఎం జయపాల్‌, టీ అగస్టీన్‌రెడ్డి, ఆర్‌ ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

రొండ్ల లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి

నీటిపారుదల శాఖ మాజీ ప్రిన్సిపల్‌ సెక్రటరీ బద్ధం అరవింద్‌రెడ్డి

రొండ్ల లక్ష్మారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న అరవింద్‌రెడ్డి, సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్‌రెడ్డి

లింగాలఘనపురం, జనవరి 28 : దివంగత జనగామ ఎమ్మెల్యే రొండ్ల లక్ష్మారెడ్డి ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని నీటిపారుదలశాఖ మాజీ ప్రిన్సిపల్‌ సెక్రటరీ బద్ధం అరవింద్‌రెడ్డి అన్నారు. రొండ్ల లక్ష్మారెడ్డి స్మారక కాంస్యవిగ్రహాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఐలోని ఆగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ అందరూ రొండ్ల లక్ష్మారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మాండలిక వ్యవస్థ ఆవిర్భావ సమయంలో లింగాలఘనపురాన్ని మండల కేంద్రంగా మార్చేందుకు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. లక్ష్మారెడ్డి కూతురు స్వాతి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని లక్ష్మారెడ్డి ఆదుకున్నారని వివరించారు. అనంతరం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నీలం స్వామి, రెడ్డి సంఘం మండల ప్రధాన కార్యదర్శి కామిడి రాజశేఖర్‌, నాయకులు ఎలపాటి రాంరెడ్డి, బుర్రెడ్డి లింగారెడ్డి, నీలం మోహన్‌, ఏదునూరి వీరన్న, లక్ష్మీనారాయణ, మంద శ్రీధర్‌రెడ్డి, బుర్రెడ్డి రాజారవీందర్‌రెడ్డి, చెన్నూరి మల్లేశం, భాస్కర్‌రెడ్డి, యాదవరెడ్డి, మాధవరెడ్డి, బొల్లంపెల్లి నాగేందర్‌, చాడ వెంకట్‌రెడ్డి, బోయిని రాజు, దారం అశోక్‌, రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, గంగుల మల్లారెడ్డి, ఎండీ అఫ్జల్‌ పాల్గొన్నారు.

బండనాగారం దర్గాలో ప్రార్థనలు చేస్తున్న అన్వర్‌

భక్తిశ్రద్ధలతో ఘనంగా ఉర్సు

బచ్చన్నపేట, జనవరి 28 : మండలంలోని బండనాగారం హజ్రత్‌ సయ్యద్‌యాకూబ్‌ షావళిబాబా దర్గాలో ఆదివారం ఘనంగా ఉర్సు జరిగాయి. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా బాబా అన్వర్‌ ఆధ్వర్యంలో గంధం సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ప్రతి ఏడాది దర్గాలో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో బాబా, మున్నీ, హుమాయిన్‌ తదితరులు పాల్గొన్నారు.

రియల్‌ ఎస్టేట్‌ నూతన కమిటీ కార్యవర్గం

రియల్‌ ఎస్టేట్‌ అసోసియేషన్‌ జిల్లా కమిటీ ఎన్నిక

జనగామ చౌరస్తా, జనవరి 28 : రియల్‌ ఎస్టేట్‌ అసోసియేషన్‌ జిల్లా నూతన కమిటీని ఆదివారం పట్టణంలోని బతుకమ్మకుంట ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుంటుక దామోదర్‌రెడ్డి, అధ్యక్షుడిగా మండాడి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్‌ అబ్దుల్‌ఖాదర్‌, ఉపాధ్యక్షుడిగా బక్క శ్రీనివాస్‌, సహాయ కార్యదర్శిగా బొమ్మకంటి అనిల్‌, కోశాధికారిగా బత్తిని నర్సింహులు, కార్యవర్గ సభ్యులుగా కాంటారి అంజాజీ, చందు, సాదం శ్రీకాంత్‌, పాషా, పాశం శ్రీనివాస్‌, మేడ పూర్ణ, శ్రీనివాస్‌, మంగ శంకర్‌, ఎర్ర మధుసూదన్‌రెడ్డి, సర్వర్‌, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు ఎన్నికయ్యారు.

మాంసం, చేపల విక్రయ దుకాణాల్లో తనిఖీలు

జనగామ చౌరస్తా, జనవరి 28 : తూనికలు, కొలతల (లీగల్‌ మెట్రాలజీ)శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జనగామలోని కూరగాయల మార్కెట్‌తోపాటు మటన్‌, చికెన్‌ షాపులు, చేపల విక్రయ సముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా లీగల్‌ మెట్రాలజీ ఇన్‌చార్జ్‌ అధికారి వల్లపు శ్రీనివాసులు తెలిపారు. దుకాణాల్లో తూకం వేసే బాట్లకు, ఎలక్ట్రిక్‌ యంత్రాలకు సరైన ముద్రలు లేకపోవడంతో 12షాపులకు కలిపి మొత్తంగా రూ.17వేలు జరిమానా విధించినట్లు ఆయన చెప్పారు. వినియోగదారులను మోసం చేసేలా వ్యాపారులు తూకంలో మోసాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముద్ర వేయని తూకపు యంత్రాలు, తూకపు రాళ్లు ఉపయోగించొద్దని వ్యాపారులకు సూచించారు. ప్యాకింగ్‌ చేసి విక్రయించే వస్తువులపై సరైన చిరునామా, ఏ సంవత్సరంలో తయారైనది, గరిష్ఠ చిల్లర ధర, కస్టమర్‌ కేర్‌ చిరునామా, సంబంధిత వస్తువు నికర బరువు తప్పనిసరిగా ముద్రించి ఉండాలని తెలిపారు. లేదంటే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జనగామ లైసెన్స్‌ హోల్డర్లు సీహెచ్‌ పరమేశ్వర్‌, మహిపాల్‌రెడ్డి, సతీశ్‌, రాజ్‌కుమార్‌ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేపల విక్రయ షాపును తనిఖీ చేస్తున్న శ్రీనివాసులు

విజేతలకు నగదు బహుమతి అందిస్తున్న శ్రీధర్‌రావు

కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రదానం

స్టేషన్‌ ఘన్‌పూర్‌, జనవరి 28 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిల్పూరు మండలం పల్లగుట్టలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన మాజీ చైర్మన్‌ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆదివారం బహుమతులు అందజేశారు. శ్రీధర్‌రావు తన తండ్రి చక్రధర్‌రావు జ్ఞాపకార్థం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ప్రథమ విజేత జట్టుకు రూ.5వేలు నగదు, ద్వితీయ స్థానంలో గెలుపొందిన జట్టుకు షీల్డ్‌ను అందించారు. రత్నాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, జీడి ఆనందం, మల్లేశ్‌, గుర్రపు రమేశ్‌, అశోక్‌పాల్‌, రఫీ, రఘుపతి, జీడి సంపత్‌, రాములు, నర్సయ్య, రజినీకుమార్‌, సతీశ్‌, రాజుకుమార్‌, యేసోబు, మహేందర్‌, మనోజ్‌, హరి, తరుణ్‌, అజారుద్దీన్‌, మోగాన్‌ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం

బచ్చన్నపేట, జనవరి 28 : మండలంలోని చిన్న రామన్‌చర్లకు చెందిన కొమ్మురాజుల మల్లేశ్‌ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని బీఆర్‌ఎస్‌ నాయకుడు ఎండీ ఆజాం ఆదివారం పరామర్శించి 50కిలోల బియ్యం అందించారు. ఆజాం మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలోనే సంతృప్తి ఉంటుందన్నారు. అందుకే తనవంతుగా సాయం అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో కిష్టయ్య, ఉప్పలయ్య, ఐలయ్య పాల్గొన్నారు. అలాగే మండలంలోని కట్కూర్‌కు చెందిన పోలోజు సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా, గ్రామానికి చెందిన తమ్మడి సురేశ్‌ ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనవంతుగా రూ.3వేలు సాయం అందించారు.

మృతుడి కుటుంబానికి చేయూత

జఫర్‌గఢ్‌, జనవరి 28 : మండలంలోని తిడుగుకు చెందిన శ్రీరాముల నరేశ్‌ ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. 50కిలోల బియ్యాన్ని అందించి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ అజీమ్‌, పింగిళి సోమయ్య, పులియాకయ్య, వాసం యాకయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

స్టేషన్‌ ఘన్‌పూర్‌, జనవరి 28 : చాగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 2005-2006 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందరు ఒక్కచోట కలిసి ఆనందంగా గడిపారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్‌ ఎంఈవో సదానందచారి, ఉపాధ్యాయులు దూడయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వరయ్య, మైసయ్య, జయమ్మ, ఫాతిమా, పూర్వ విద్యార్థులు రాము, రాజు, హరినాథ్‌, సాంబరాజు, అశోక్‌, రమేశ్‌, శిల్ప, అనిత, రేణుక, రాజేశ్వరి పాల్గొన్నారు.